# నవభూమి

## తెలంగాణ అనుబంధం

15 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in




## భూ భారతిని ప్రారంభించిన
# సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 14 నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ ప్రారంభమైంది. సోమవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ఈ భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టాన్ని అంకితం చేస్తున్నామన్నారు. తెలంగాణలో జరిగిన పోరాటాలన్ని భూమి చుట్టూ తిరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతోనే కుమురం భీమ్ పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణలో భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ధరణి కారణంగా తహశీల్దార్‌పై దాడి కూడా జరిగిందన్నారు. ఇదే ధరణి కారణంగా తెలంగాణలో జంట హత్యలు సైతం జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి.. మిగులు భూములను సేకరించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. సేకరించిన మిగులు భూములను పేదలకు పంచింది ఇందిర ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి చట్టాన్ని రద్దు చేసి ధరణి తెచ్చిందని మండిపడ్డారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా గతంలో చిత్రీకరించారని.. తద్వారా ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను సైతం తొలగించారన్నారు. రెవెన్యూ సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని స్పష్టం చేశారు. కొందరి వల్ల మొత్తం రెవెన్యూ శాఖను తాను దోషిగా చూడనని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం,అధికారులు వేర్వేరు కాదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి భూమికి కొలతలు.. హద్దులు వేసి రైతులకు ఇద్దామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తొలుత ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్ అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ పోర్టల్‌ను అప్ డేట్ చేసేందుకు ప్రజల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు.గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. ధరణి ఆరాచకాల ఫలితం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వేళ.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పాడేశామన్నారు. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని.. అలాగే వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమమైన చట్టం రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు వంటి నేతల సూచనలు సైతం తమ ప్రభుత్వం స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..
# ఇకపై ఉద్యోగాల్లో



**హైదరాబాద్, ఏప్రిల్ 14 నవభూమి:** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు.

**ఉద్యోగ భర్తీపై త్వరలోనే నిర్ణయం: ఉత్తమ్**

ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవోను సీఎంకు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదన్నారు. అసెంబ్లీలో చర్చకే పరిమితం అయ్యాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే తాము కీలక అడుగు ముందుకేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామన్నారు. చెప్పినట్లే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.

రేపు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీవో నంబర్ 9ని విడుదల చేశామన్నారు. ఈ క్షణం నుంచే వర్గీకరణ అమలు అవుతుందన్నారు. రూల్స్ కోసం జీవో నంబర్ 10ని విడుదల చేశామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. ఈరోజు నుంచి పెద్ద సంఖ్యలో ఖాళీలు భర్తీ చేయబోతున్నామని.. వాటన్నింటికి వర్గీకరణ వర్తిస్తుందని వెల్లడించారు. జీవో నంబర్ 29 ప్రకారం రోస్టర్ పాయింట్స్ కేటాయింపు ఉంటుందని.. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం చాలా సంతోషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## పేట్ బషీరాబాద్ పాలీస్టేషన్‌లో మల్కాజిగిరి
## ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిపై కేసు నమోదు



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ లోని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కి చెందిన అరుంధతి ఆసుపత్రి లో చేసిన పనికి బిల్లులు చెల్లించలేదని,తను చేసిన పనికి బిల్లు లు ఇవ్వకుండా మోసం చేశారని యేసు.బాబు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. బాదితుడు యేసుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు.ఈ విషయం పై వివరాలు ఇవ్వడానికి సిఐ సమాధానం లేదు



## గురువులు భావి తరాలకు మార్గ దర్శకులు

6

## కంచ గచ్చిబౌలిపై
# సుప్రీంలో అఫిడవిట్
## తెలంగాణ ప్రభుత్వం ఏం చెప్పిందంటే?

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపింది. ఈ నేపథ్యంలో ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరుగుతోంది. ఈ సమావేశానికి ప్రభుత్వ సీఎస్ శాంత కుమారి హాజరయ్యారు. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది.

# మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనంగా జయంతి వేడుకలు



**వీపనగండ్ల ఏప్రిల్ 15 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్లు అఖిల్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హరిక, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, భారత రాజ్యాంగం రూపొందించడంలో కీలక పాత్ర పోషించినటువంటి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన త్యాగం ఎంతో ఉందని అనునిత్యం ప్రతి అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. హాస్పటల్ సిబ్బంది 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలి : బీకొండ రాములు



**పాపన్నపేట నవభూమి:** భారతరత్న అవార్డు గ్రహిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పాపన్నపేట మండలం బీజేపీ అధ్యక్షుడు బీకొండ రాములు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేటలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాణం చట్టాల అమలులో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. అయన అత్యంత పేదరికంలో పుట్టి చిన్నతన్నంలో ఎన్నో కష్టాలు అనుభవించి చదువు ద్వారా రాజ్యాంగ నిర్మాతగా ఎదిగాడని గుర్తుచేసాడు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ చిన్నతనం నుండే ప్రతి ఒక పౌరుడు దేశభక్తితో, జాతీయ భావాలను కలిగి ఉండాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుక

**ములకలపల్లి ఏప్రిల్ 14 నవభూమి:** మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామం నందు అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త, పాత్రికేయులు పోతుగంటి క్రాంతి మాట్లాడుతూ కుల వివక్షపై ఇంకా ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఇంకా భారతదేశంలో దళిత స్త్రీలపై అరాచకాలు జరుగుతూనే ఉన్నాయని వాటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు సమానమేనని ఈరోజు ఏ మంత్రైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి తమ బాధ్యతలు నిర్వహించే విధంగా రాజ్యాంగం రూపొందించుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ నాయకులు గౌరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంకా దళిత గిరిజన యువకులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఇంకా మనం తెలుసుకోకపోతే చాలా ప్రమాదాలు జరిగా అవకాశం ఉందని ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగంలోని హక్కులు గురించి తెలుసుకోవాలని తెలియజేశారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## ■ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్

**చేగుంట ఏప్రిల్ 15 నవభూమి–** మాసాయిపేట మండలంలోని పోతాన్ పల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే భారత దేశంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. భారత ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని అభివర్ణించారు. అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయంలోనే ప్రపంచ మేధావి అని, మొట్టమొదటి విద్యార్థిగా పేరుగాంచారు. నేటి యువత భారత సమాజం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుటకు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పోతాన్ పల్లిలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి ఆవుల రాజిరెడ్డి పూలమాలలు వేశారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు , తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,



తాజా మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ అలీ, గ్రామ అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ సర్పంచులు సిద్ధిరెడ్డి, జగన్ గౌడ్, రాంరెడ్డి, అంజగౌడ్, పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ గూళ్ళ సిద్దిరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, బాలసాయి హరిప్రసాద్, గుర్రం శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, కమ్మరి రాజు, లంబాడి శ్రీనివాస్, కిషన్ నాయక్, శేఖర్, శ్రీనివాస్,నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్, గొల్ల పోచయ్య, నర్సింలు, మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు

**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 14(నవ భూమి) ప్రతినిధి–** వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని శాసనసభ సభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ 1991 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని "మా " అనే కంటోన్మెంట్ పట్టణంలో మిలిటరీలో సుబేదార్ మేజర్ గా పనిచేస్తున్న శ్రీరామ్ జి సప్కాల్ అంబావాడేకర్ శ్రీమతి బీమాబాయిలకు 14వ సంతానంగా ఏదైనా సెకండ్ హ్యాండ్ అయిపోయిందా భారత భాగ్య విధాత భీమరావు రాంజీ అంబేద్కర్ జన్మించాడు. వీరి పూర్వీకులు మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అందివాడ గ్రామం అనే కులానికి చెందినవారు. మహారాష్ట్ర కొంకన ప్రాంతమైన దాపోలిలో ఉద్యోగ విరమణ అనంతరం స్థిరపడాలనుకున్న శ్రీరామ్ జి సక్పాల్ అంబావాడేకర్ తన కుమారుడు అంబేద్కర్ ను 5వ ఏటా ఆ గ్రామ పాఠశాలల్లో చదివించారు 1986 నవంబర్ 7న అంబేద్కర్ 6 వా ఏటా తల్లి బీమా భాయి మరణించింది అదే సంవత్సరంలో తన అన్నతో కలిసి సత్తార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరారు. అక్కడ అంటరాని కులం కారణంగా ఆ బాలురను హీనంగా చూడటం ఆ పసి మనసులో చరణ్ ముద్ర వేసింది ఇక్కడి నుండి రాంజీ కుటుంబం ముంబై చేరుకుంది. అక్కడ ఎల్విన్ స్టేన్ హై స్కూల్ నుండి 1907 వ సంవత్సరంలో మెట్రిక్ ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యాడు. ఒక అంటరాని కులానికి చెందిన అంబేద్కర్ మెట్రిక్ పాస్ అయిన మొదటి వ్యక్తి గొప్ప విశేషం, బాల్య వివాహాలు సాధారణమైన రోజుల్లో 16 సంవత్సరాలకె అంబేద్కర్ కు తొమ్మిది సంవత్సరాల రమాబాయి తో వివాహం జరిగింది. 1910 లో ఎల్విన్ స్టీల్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ బరోడా మహారాజు పార్థసాయంతో 1912 వ అదే కళాశాల నుండి బిఏ డిగ్రీ పూర్తి చేశాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రక్షణ శాఖ కార్యదర్శిగా ఉద్యోగంలో చేరాడు. అంటరాని కులం కారణంగా నౌకరులు కూడా ఫైలు కూడా చేతికిచ్చేవారు కాదు. పెద్ద ఉద్యోగం చేస్తున్న చిన్న నౌకరులు సైతం అంటరాని వాడని హీనంగా చూసేవారు. ఉండడానికి ఎవరు ఇల్లు ఇవ్వలేరు. పార్టీ పత్రంలో కొన్నలున్నప్పటికీ అంటరాని కులం వాడని తెలిసి అక్కడినుండి తరిమేశారు. అవమానాలు భరించలేక బరోడాల ఉద్యోగం మానేసి ముంబై చేరుకుని కొంతకాలం ట్యూషన్ చెప్పుకున్నారు సైడాన్ హెూమ్ కళాశాలలో ఆర్థిక శాస్త్రంలో ప్రొఫెసర్ గా 1918 నవంబర్ లో చేరి 1920 వరకు పని చేశారు. నెహ్రూ మహారాజు గారి ఆర్థిక సహాయం కొంత, తాను ఉద్యోగం చేస్తూ దాచుకున్న మరికొంత డబ్బుతో ఆర్థికంగా లండన్ లో ఆగిపోయిన చదువులు పూర్తి చేసి నిమిత్తం 1920 సెప్టెంబర్ లో తిరిగి లండన్ కి వెళ్లి 1921 జూన్ లొ ప్రొవిషనల్ అండ్ డి సెంట్రలైజేషన్ ఇన్ బ్రిటిష్ ఇండియా అనే పరిశోధన వ్యాసం రాసి ఎంఎస్సీ



పొందారు. అదే సమయంలో బార్ ఎట్లా లా లొ ఉత్తీర్ణులయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లో ఉన్న సమయంలో లండన్ యూనివర్సిటీ లైబ్రరీ సిటీ లైబ్రరీ, ఇండియా ఆఫీస్ లైబ్రరీలలో, అనేక పుస్తకాలు చదివారు. లండన్ జర్మనీ లోని బాన్ విశ్వవిద్యాలయంలో మరో కోర్టులో చేరి నెలకే అంటే 1923 జూన్ లో ముంబాయి వచ్చి న్యాయవాదిగా కొత్త జీవితం ప్రారంభించారు. హిందూమతంలో అవమానాలకు విసుకు చెంది దేవుడు ఆత్మను పరలోకాలను గూర్చి బోధించని, స్వేచ్ఛ స్వతంత్ర నుండి బౌద్ధ మతాన్ని 1956 ఆగస్టు 14న. నాగపూర్ లో దాదాపు 5 లక్షల మందితో స్వీకరించారు చరమ దశలో ఉన్న బౌద్ధ మతానికి జీవం పోశాడు. నవబుద్ధ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. నాలుగవ ప్రపంచ బౌద్ధ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుద్ధిజం గురించి కమ్యూనిజం గురించి ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు దిక్సూచిగా మన ముందు నిలిచాయి. విద్య ఐక్యత ఆందోళన అనే మాత్ర సూత్రాన్ని ఆలు పెరగని పోరాటం చేశాడు 1990 ఏప్రిల్ 12 న ఆవిష్కరించి తేదీన భారతరత్న గౌరవించి గౌరవించింది. సమీకరించు, బోధించు, పోరాడు, అనే నినాదాన్ని ప్రజల్లో వినిపించాడు. కులమత బేధాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కును కల్పించాడు. అంటావనితనం ఉండకూడదని వాదన వినిపించాడు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జెన్, మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్అర్థ సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కాల యాదయ్య, బిజెపి నాయకులు, టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, సీపీఎం పార్టీ నాయకులు, కె వి ఎస్ నాయకులు, మరియు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారు : చంద్రం బాబాగౌడ్







**పాపన్నపేట నవభూమి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే కేసీఆర్ కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బిఆర్ఎస్ పార్టీ పాపన్నపేట మండల సీనియర్ నాయకుడు చంద్రం బాబాగౌడ్ అన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%% రాజ్యాంగంలో పొందిపరిచిన అంశాలకు అనుగుణంగా ఈ రాష్ట్రం సాధించుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. హైదరాబాద్‌లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఆ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్కసారి కూడా పూలమాలవేసి గౌరవించింది లేదన్నారు. దళితుల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం తెస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా దళితులకు అందించలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో 10 శాతం లబ్ధిదారులకు రావాల్సిన డబ్బులను కూడా ఇంకా ఈ ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని, దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.. పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



**రామకృష్ణాపూర్-నవభూమి-** డా" బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టణంలోని స్థానిక అంగడి బజార్లోని జెండాను ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన
- ఎర్రబెల్లి దయాకర్ రావు, పరుపటి శ్రీనివాస్ రెడ్డి







**రాయపర్తి ఏప్రిల్ 14 (నవభూమి )** రాయపర్తి మండల కేంద్రంలో ని చౌరస్తా వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద.భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.మైలారం నుండి రాయపర్తి వరకు భారీ ఎత్తున బైక్ లతో ర్యాలీ గా, వచ్చి డప్పు చప్పులతో స్వాగతం పలుకగాస్థానిక విగ్రహ కమిటీ అధ్యక్షులు ఐత రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని అ మహనీయుని విగ్రహనికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, ఐత జంపి మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చిల్వేర్ సాయి గౌడ్, చెడుపాక కుమార్, చందు సతీష్, ఎండి అష్రాఫ్ అలీ, ఎండి అష్రఫ్ ఎండీ యూసఫ్, కిరణ్, సాయి కిరణ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు







**వీపనగండ్ల ఏప్రిల్ 15 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మాసూమ్ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న కేక్ కట్ చేసి అంబేద్కర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,,, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగం రూపశిల్పి దేశ స్వతంత్ర సాధనకు భారతీయులందరినీ ఏకం చేసిన గొప్ప యోధుడు భారతరత్న విధివిధాలను రాజ్యాంగంలో పొందుపరిచి ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కలిగించి ఓటు ద్వారా సమాధానం చెప్పాలని ఆలోచన వచ్చిన గొప్ప మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఈ మీసాల నాగరాజు, డి. రాజు మీసాల రాజశేఖర్ పామ్ నాగులు, మీసాల గంగూలీ, సహదేవుడు, వర్మ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజర అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనగ వెంకటేశ్వర్లు సింగరేణి రిటైర్డ్ మేనేజర్ మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఏ రకంగా కష్టపడి చదివి ఒక ఉన్నతమైన స్థాయికి ఎదిగాడో అలాగే రాజ్యాంగాన్ని రాయటానికి తన అంత శ్రమ పడ్డాడో రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఎటువంటి హక్కులు కలిగాయో అంబేద్కర్ గొప్పతనాన్ని అంబేద్కర్ సాధించిన విజయాలను నేటి సమాజంలో అందరూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ బాటలో నడవాలని రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో చక్కగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మేడం లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ఆయుధమని అంబేద్కర్ ఒక శక్తిని అంబేద్కర్ ఒక జ్ఞానని అంబేద్కర్ రాజ్యాంగము అందరి కోసం రాశాడని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బూర్గంపహాడ్ మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి లాలయ, పినపాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పిల్లి ఆదిలక్ష్మి, కార్యదర్శి అప్పారావు, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ 134వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలు, కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 6:30 గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అతి ప్రతిభావంతమైన వ్యక్తుల్లో ఒకరని, ఆయన అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలకు ప్రాతినిధ్యం వహించే విశాల రాజ్యాంగాన్ని అందించారని ఆయన కృషివల్లే ఈరోజు మనం అనేక హక్కులు, స్వాతంత్ర్యాలను పొందగలుగుతున్నామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయడమే మన బాధ్యత అని పేర్కొంటూ, ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, పెద్ది వెంకన్న, గూడూరు నాగేశ్వరరావు, రాచకొండ ఉపేందర్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మద్దెర్ల రాజన్న, నరసింహారావు, దేవ్ సింగ్, మేడ వెంకటేశ్వర్లు, మధుసూదన్ రావు, ఏ. వెంకటేశ్వర్లు బిక్షం, ఎన్. దేవేందర్ రెడ్డి, వేముల రవీందర్, మురళి, డోలి వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు కవిత, జిల్లా అధ్యక్షుడు బి. రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చింతలపాటి శ్రీశైలం, రామలింగారెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# కల్వరాల గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వీపనగండ్ల ఏప్రిల్ 15 నవభూమి–** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు గ్రామ నాయకులు వెంకటరాజయ్య, ఈ సందర్భంగా సంఘం సభ్యులు నాయకులు మాట్లాడుతూ,,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు పేద ప్రజల కోసమే బడుగు బలహీన వర్గాల కోసం తన త్యాగం ఎంతో ఉంది అని ఈ సందర్భంగా కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి గ్రామంలో ప్రధాన రహదారిలో ర్యాలీతో బయలుదేరి జై భీమ్ జై భీమ్ నినాదాలతో భారీగా తరలివచ్చిన మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా
## రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఘన నివాళి






**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి జంగాల విజయ్ కుమార్, సభ్యులు భువనగిరి గుప్తా, నాల లక్ష్మీనరసింహారావు, శాంతన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారతదేశ సామాజిక సమానత్వానికి, ఆర్థిక, రాజకీయరంగాలలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి నిలువెత్తు ఉదాహరణ. వారి ఆలోచనలు, ఆశయాలు ఈ రోజు యువతలో స్ఫూర్తిని నింపాలని, అందరం కలిసి వారి మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ సమానత్వ సమాజం నిర్మాణంలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి గౌరవం, సమాజానికి సమానత్వం అనే మూల్యాలను బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితకాలం అంతా ఆచరణలో పెట్టారని, ఆయన ఆలోచనలు ఈనాటి సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని, అంబేద్కర్ గారి జయంతిని కేవలం స్మరణార్థ దినంగా కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రగిలించే ప్రేరణా పర్వంగా భావించి ఆ దిశగా పనిచేయాలని ఆయన అన్నారు.

# సమానత్వ సాధనే మహనీయులకు నిజమైన నివాళి: టిపిటిఎఫ్








**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి:** పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆ బాధ్యతను మేధావులు, ప్రజా సంఘాలు నిర్వర్తించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్ధోజు కవిత, మైస శ్రీనివాస్ అన్నారు.

ఏప్రిల్ నెలను మహనీయులు జన్మించిన మాసంగా పరిగణిస్తూ టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. విప్లవ విద్యార్థి కెరటం జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో నివాళులర్పించారు. అనంతరం మహనీయులను స్మరిస్తూ వాకింగ్ నిర్వహించారు. రైల్వే స్టేషన్ వద్ద బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి, ఇల్లందు రోడ్ లోని మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి, కోర్టు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా వారిని స్మరిస్తున్న పాలకులు ఆచరణలో వారు సూచించిన మార్గానికి భిన్నంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పూలే, అంబేద్కర్, జార్జి రెడ్డి ముగ్గురూ కులవాదాన్ని,మత వాదాన్ని ఎదిరించి మతోన్మాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఇప్పుటికీ దేశంలో మనువాద ప్రమాదం కొనసాగుతుందని ఆ మహనీయుల స్ఫూర్తితో దానిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజికార్థిక సమానత్వాన్ని సాధించినప్పుడే పూలే, అంబేద్కర్ లకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, ఎ సువర్ణ, జిల్లా నాయకులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, టిపిజేఏసీ జిల్లా అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ,రిటైర్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మైస నాగయ్య సామాజిక పిల్లల సంరక్షణ ఉద్యమకారులు క్రాంతి కుమార్, ఆర్టీసీ కార్మిక నాయకులు లక్ష్మయ్య, కాళోజీ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్రెడ్డి ,మైతే ఇస్లామీయ నాయకులు సత్తార్, సిపిఐ ఎంఎల్ డివిజన్ నాయకులు హెచ్ లింగయ్య, పి వై ఎల్ నాయకులు సామ. పాపయ్య చైతన్య పిడిఎస్యు రాష్ట్ర నాయకులు మధు జిల్లా నాయకులు నాగరాజు, మహేష్, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు యాదగిరి, వివిధ మండలాల బాధ్యులు వై యాకయ్య, సారెడ్డి లింగారెడ్డి, గణపురం బిక్షపతి, గుండ్ల విజయ్ కుమార్ సజ్జనం విద్యాసాగర్, బాబురావు, బావు సింగ్, తీగల రమేష్ %ఖ%. వెంకటేశ్వర్లు, నాయకులు దైద వెంకటేశ్వర్లు, తల్లాడ శ్రీనివాస్ బి శ్రీనివాస్, కె వెంకటేశ్వర్లు కొడెం శ్రీనివాస్, రవీందర్, జి మురళి, జీ సరిరామ్, డి మల్లయ్య, సురేష్, జబర్ లాల్, జి ప్రకాశం, దబ్బ నరేష్, రఫిక్ సోమ రవి, గూడూరు నాగేశ్వరరావు, మధుసూదన్ రావు ధనుంజయనాయుడు, రహీముద్దీన్, సునావత్ కృష్ణ, బానోత్ శంకర్, జి నాగరాజు, ఉస్మాన్, కొండ్లె రాము, గోపి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## కల్వరాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వీపనగండ్ల ఏప్రిల్ 15 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు, ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ,,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు పేద ప్రజల కోసమే బడుగు బలహీన వర్గాల కోసం తన త్యాగం ఎంతో ఉంది అని ఈ సందర్భంగా కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి గ్రామంలో ప్రధాన రహదారిలో ర్యాలీతో బయలుదేరి జై భీమ్ జై భీమ్ నినాదాలతో భారీగా తరలివచ్చిన మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్-నవభూమి-** క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ఆధ్వర్యంలో సోమవారం డా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 14 (నవభూమి ) ప్రతినిధి -**వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కొట్లాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఘనంగా జయంతి ఉత్సవాలు జరపడం జరిగింది. 134వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీకి నూతన ప్రెసిడెంట్ కావలి శంకర్ నూతన వాయిస్ ప్రెసిడెంట్ ముఖేష్. మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ డీలర్ రాములు నరసింహులు సత్తయ్య కోరుబోయిన శేఖర్ లగ్దేపల్లి మహిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి హనుమంత్ రెడ్డి పరిగి మోహన్ బేగరి మైపాల్ బేగరి సంతోష్ కుమార్ బేగరి శేఖర్ జైపాల్ చందు శ్రీనివాస్ ప్రకాష్ విజయ్ ప్రవీణ్ శీను మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాక గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** అణగారిన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మాల మహానాడు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తుమ్మల కిరణ్ కుమార్ అన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- పోస్టర్ విడుదల చేసిన చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్
- సమ్మర్లో కిచెన్, గోడౌన్స్ షాపులలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి తప్పనిసరిగా ఫైర్ పట్ల అందరికీ అవగాహన ఉండాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 14 నవభూమి :** చేవెళ్లలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ వారోత్సవాలు ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారని, ఈ సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సోమవారం చేవెళ్లలో ఉన్న అగ్నిమాపక శాఖ కేంద్రంలో చేవెళ్ల ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 న ముంబాయిలోని విక్టోరియా యార్డ్ లో పోర్ట్ స్టికైన్ నౌకలో అగ్నిప్రమాదం జరిగి 66 మంది అగ్నిమాపక సిబ్బందితోపాటు 231 మంది నౌకలో ప్రయాణికులు చనిపోయారని తెలిపారు. ఈ ప్రమాదంలో 476 మంది క్షతగాత్రులు అయ్యారని తెలిపారు. ఈ విషాదాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రభుత్వాలు ఏప్రిల్ 14 ను జాతీయ అగ్నిమాపక దినంగా జరుపుతు న్నాయని, అందులో భాగంగానే వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, వారోత్సవాలలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గ స్థాయిలో బస్టాండ్, రైల్వే స్టేషన్, ఇండస్ట్రియల్స్, హాస్పిటల్స్ జనసంచార ప్రదేశాలలో అగ్నిమాపక సిబ్బందికి ప్రేరణను కలిగించడంతోపాటు, ప్రజల్లో భద్రతపైన అవగాహనను అడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు(మాక్ డ్రిల్స్) నిర్వహించనున్నట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఈ వారోత్సవాల వాల్ పోస్టర్ ను చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ విడుదలచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషన్ గౌడ్మా ట్లాడుతూ..



అగ్నిప్రమాదలకు కారణం నిర్లక్ష్యంగా పొగ తాగడం, విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా ప్రమాదలు జరుగుతాయి అని తెలిపారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్?లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు సిబ్బంది. సేఫ్టీ కోసం అనేక చర్యలు చేపడుతున్నామని అని అన్నారు. ఫైర్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం రావడం వల్ల రోజు ఏదో ఒక కొత్త అంశాన్ని నేర్చుకోవడంతోపాటు వివిధ రకాల అగ్ని ప్రమాదపు ఘటనలలో పాల్గొనడం వల్ల వాటి పరిస్థితులను కంట్రోల్ చేసే అవగాహన సైతం వస్తుందని తెలిపారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే కంటే ముందే అక్కడ ఉన్న ప్రజలు అవగాహనతో మంటలు ఆర్పే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమ్మర్లో కిచెన్, గోడౌన్స్ షాపులలో ఫైర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా ఫైర్ పట్ల అందరికీ అవగాహన ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

# అణచబడ్డ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

- సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేవెళ్ల మండల
- కార్యదర్శి దిమిటి రాజు
- కౌకుంట్లలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి

**చేవెళ్ల, ఏప్రిల్ 14 నవభూమి :** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామం లో యువజన సంఘం అధ్యక్షులు మొగులయ్య అధ్యక్షతన, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేవెళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు ,సారా శివకుమార్, దిమిటి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం అస్పూర్శత, రెండు గ్రాసుల పద్దతి,బడుగు బలహీన వర్గాల కు సమాన హక్కు కల్పించిన గొప్ప మేధావి అని కొని యాడారు , ఏదైనా సాధించాలంటే కత్తి పట్టి యుద్ధం చేయనవసరం లేదని ,"పెన్ను,ఓటు" అనే రెండు ఆయుధలతో రాజ్యాధికారం మనకు వస్తుందని, తన స్వంత కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా అనచబడ్డ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని



కొనియాడారు. అంటరానివారని శూద్రుడని ముద్రవేసి, ఊరి బయట వెలివేసిన, స్కూల్ లోపలికి రానివ్వకున్నా,స్వంత జ్ఞానం తో ఎన్నో డిగ్రీలు పొంది, ఎన్నో పట్టాలు పొంది,దేశంలోనే అత్యున్నతమైన పదవులు పొంది, రాజ్యాధికారం సాధించిన గొప్ప మహనీయులు డాక్టర్ బీమ్ రావు రామ్ జీ అంబేద్కర్..భారత రాజ్యాంగ పితామహులు అని కొనియాడుతూ జన్మదినం సందర్భంగా ఘన నివాళ్లు అర్పించారు..ఈ కార్యక్రమం లో యవజన సంఘం నాయకులు తల్లారి మహేందర్, ఎర్రోళ్ల రవి,ఆంజనేయులు,చిలుకల శ్రీకాంత్, దిమిటి వెంకటేష్, సురేందర్, ప్రశాంత్ అశోక్, రమేష్, బిక్షపతి తదితరులుపాల్గొన్నారు.

# ప్రియుడుని హత్య చేసిన ప్రియురాలి అరెస్ట్

- రిమాండ్కు తరలింపు

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 14:** ప్రియుడిని హత్య చేసిన కేసులో తప్పించుకుని తిరుగుతున్న ప్రియురాలని ఆదివారం ఖానాపురం హవేలీ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకి రిమాండ్ కు తరలించారు. సిఐ భాను ప్రకాష్ తెలిపే వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మడికంటి లావణ్య కొంతకాలంగా ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ లో నివాసం ఉంటోంది.

గతంలోనే వివాహం అయిన లావణ్య భర్తతో విభేదాలతో విడిగా ఉంటూ తొలుత సత్తుపల్లిలో ఒక అపార్ట్ మెంట్ లో తన తండ్రి తో కలిసి నివాసం ఉండేది. ఏడాది క్రితం లావణ్య తండ్రి మరణించాగా అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తి తో ఆమెకు పరిచయం ఏర్పడి అది వివాహేత సంబంధానికి దారి తీసింది. ఇద్దరు కలిసి సత్తుపల్లి లో ఓ ఇంట్లో కిరాయికి ఉంటూ సహజీవనం చేస్తున్నారు. ఐదు నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు మక్కాం మార్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ చేస్తూ ఇద్దరు కలసి జీవిస్తున్నారు. ఇటీవల రవి, లావణ్య మద్య తరుచు వివాదాలు చోటు చేసుకోవడంతో మద్యానికి బానిసైన రవిప్రసాద్ ఏప్రియల్ 6 వ తేదిన సాయంత్రం అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి అనుమానంతో లావణ్య తో గొడవ పడ్డాడు. రాత్రి 7 గంట సమయంలో ఇద్దరి మధ్య మరోసారి వివాదం తలెత్తడంతో బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. అతను లావణ్య కుడి చెయ్యి పై గాట్టిగా కొరకాడంతో అతని భాదలు తట్టుకోలేక అతని చంపాలని నిర్ణయించుకుంది లావణ్య. అదే తడువుగా బనీన్ తో అతని గొంతు నులిమీ ఊపిరి ఆడకుండా చేసి కాళ్లతో తన్ని కిందపడవేయడంతో తలకు గాయమై రవి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలాన్ని చేరుకున్న పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# అంబేద్కర్ జీవితానికి సంబంధించి 5 స్థలాలను పుణ్యక్షేత్రాలుగా మార్చిన చరిత్ర బీజేపీ దే



**పరిగి,ఏప్రిల్ 14 (నవభూమి)-** బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా,దోమ మండలం కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొంగు మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ జీవితానికి సంబంధించి 5 స్థలాలను పుణ్యక్షేత్రాలుగా మార్చిన చరిత్ర బీజేపీ దే అని అన్నారు. "జై భీమ్!"బాబాసాహెబ్ ఒక నేత కాదు ఒక యుగం అని అయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి నిజమైన జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమం లో మోని వెంకటయ్య, మహిపాల్, కేశవులు శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కారులో చిక్కుకుని ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి



**చేవెళ్ల,ఏప్రిల్ 14 నవభూమి:** చేవెళ్ల మున్సిపాలిటీపరిధిలోని దామరగిద్ద గ్రామంలో విషాదం నెలకొంది. కార్ లాక్ డోర్ పడటంతో ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. పామేనా గ్రామానికి చెందిన కావలి వెంకటేష్ జ్యోతి దంపతులకుమార్తె తన్మై శ్రీ (5) షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఉమారాణి దంపతుల కుమార్తె అభినయశ్రీ ( 4) చిన్నారులు మేనమామ అయినా తెలుగు రాంబాబు పెళ్లి నిమిత్తం దామరగిద్ద గ్రామానికి వచ్చారు. సోమవారం సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇద్దరు చిన్నారులు ఆడుకుంటూ వెళ్లి, ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన రాంబాబు కారులోకి ఎక్కారు. వెంటనే ఆటోమెటిక్‌గా లాక్ పడటంతో చిన్నారులు ఇద్దరు కారులోనే చిక్కుకుపోయారు. కొన్ని గంటల తరువాత పిల్లలు కనిపించక పోవటంతో బంధువులు కుటుంబ సభ్యులు చిన్నారులు బయట ఎక్కడో ఆడుకుంటున్నారనే భావనతో ఉన్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కారులో చూడగా ఇద్దరు చిన్నారులు అపస్మారకస్థితిలో కనిపించటంతో, కంగారుపడ్డ కుటుంబసభ్యులు హుటా హుటిన చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చిన్నారులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతుల తల్లిదండ్రుల హృదయరోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతికి కారణాలపై పోలోసులు అరా తీస్తున్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 14 నవభూమి:** మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నతుడు మహానుభావుడు ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల కి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ చెద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకొని, చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలలోని వివిధ రకాల పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి

■ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో వేడుకలు





**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి. రాజేంద్రప్రసాద్ డిపిఆర్ఓ, సాంస్కృతిక సారథి కళాకారులు, జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ మహోన్నత కృషిని, ఆయన సమాజానికి ఇచ్చిన అమూల్యమైన సేవలను స్మరించుకోవాలని కోరారు. ఆయన ఎంచుకున్న మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని, సమానత్వం, న్యాయం, మానవతావాదం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ప్రేరణగా నిలిచిపోతుందని చెప్పారు. జర్నలిస్టు ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషించాలని అన్నారు

# గురువులు భావి తరాలకు మార్గదర్శకులు

■ నవభూమి ఎడిటర్ అజీద్

**గరిడేపల్లి (సూర్యాపేట జిల్లా)(నవభూమి ప్రతినిధి) :-** గురువులు భావి తరానికి మార్గదర్శకులని నవభూమి ఎడిటర్ అజీద్ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో 1982-83 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సహాధ్యాయిగా పాల్గొన్నారు. గురువులు కఠినంగా వ్యవహరించి,విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించారని, దీని వల్ల చాలా మంది ఎదిగి ఉన్నత స్థానాలకు ఎదిగి, తమ స్కూలుకు,ఉన్నవూరికి, తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చారన్నారు.

నేటి విద్యావిధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతిక అభివృద్ధి చెందడం, పల్లెలకు దగ్గరలో కళాశాలలు రావడంతో పల్లెటూర్లలో విద్యావంతులు పెరిగారని,మంచి ఉద్యోగాలను సంపాదించి ఉన్నత శిఖరాలను అందుకుంటున్నారన్నారు. ఇలా ఎదిగిన వారు తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేలా తమ వంతు సాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రామినేని సత్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలస్యంగానైనా పూర్వ విద్యార్థులు గుమికూడి సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని, గురువులను గుర్తుపెట్టుకొని వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.. అనంతరం గురువులైన రామినేని సత్యం,వీరారెడ్డి, కృష్ణారెడ్డి(పీఇటీ) వెంకటేశ్వర్లును విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి,జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత గురువులు సైతం విద్యార్థులకు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. తొలుత గురువులకు స్వాగత సత్కారాలు అందజేశారు. స్కూలు ఆవరణ నుంచి వేదిక వరకు విద్యార్థిలు గురువులపై పూలు చల్లుతూ మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు.

తొలుత సహాధ్యాయి,ట్రాన్స్‌కో సీనియర్ ఎకౌంట్ ఆఫీసర్ పిన్నని కోటేశ్వరరావు గురువులను వేదికపైకి ఆహ్వానించారు. ఇటీవలే రిటైర్డ్ అయిన గురుకుల ప్రిన్సిపాల్,ఈ పాఠశాల విద్యార్థి ఆకుల భిక్షమయ్యను కూడా వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ స్వీయ పరిచయంతో పాటు మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థి



కంటెం వెంకయ్య తెల్ల పంచె కట్టుకొని అచ్చమైన రైతు వస్త్రాధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పచ్చగడ్డి కోసేటి పడుచుపిల్ల అంటూ పిన్నని కోటేశ్వరరావు,ఆయన సతీమణి ప్రభావతి చేసిన నృత్యం అందర్నీ అలరించింది. రామినేని కళావతి స్నేహితులపై ఆలపించిన గీతం కూడ అకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దూరప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. మదనపల్లి నుంచి వంగాల యశోద తన భర్త కోటాచారితో ఆత్మీయ సమావేశానికి తరలివచ్చారు. నవభూమి అసిస్టెంట్ ఎడిటర్ షేక్ షహనాజ్ తన ప్రసంగంలో శ్రీశ్రీ కవితను వినిపించి, అందర్నీ అకట్టుకున్నారు. ఎన్నో మధురానుభూతులను పంచుకొని పూర్వ విద్యార్థులు తమ ఇళ్లకు తరలివెళ్తూ..మళ్లీ మళ్లీ ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించుకొని, స్నేహితులందరు కలుసుకోవాలని వీడ్కోలు పలికారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**జూలురుపాడు,ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మార్గ చూపరి డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ గొప్ప నాయకుడని ఆయన మేధస్సుతో రాజ్యాంగాన్ని వ్రాసి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సమ న్యాయం కల్పించారని ప్రశంసించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు మంగిలాల్ నాయక్ అంబేద్కర్ కు నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన బలహీన వర్గాలకు అంబేద్కర్ దైవ సమానుడని ఆయన కృషి వల్లనే మా వర్గాలు స్వేచ్ఛ గా తిరగ గలుగుతున్నామని దానిని సహించలేని కొన్ని వర్గాలు ఆయన రాజ్యాంగాన్ని కూలదోయాలని కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. దానిని గ్రహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జోడో యాత్ర చేపట్టి కన్య కుమారి నుంచి కాశ్మీర్ వరకు అవగాహన కల్పించారన్నారు. అయినా సాక్షాత్తు పార్లమెంట్ వేదిక గా ఆయనను అవమానిస్తున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో జై



బాపూ, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదని రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాజ్యాంగాన్ని రక్షించి,దాని స్ఫూర్తితో ప్రజలకు సామాజిక న్యాయం కల్పిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు,వాసు, నరసింహా రావు, సుగుణరావు, రామకృష్ణ , రాంబాబు, కిరణ్, సంజీవరావు, భాస్కర్, శ్రీను, రాథోడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు